సాక్షి
వైఎస్‌ఆర్ జిల్లా
బుధవారం । 8 । నవంబర్ । 2023



ఉత్సాహంగా ఖోఖో ఎంపికలు

ప్రొద్దుటూరు ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూఏ స్థాయి ఖోఖో మహిళ, పురుషుల జట్లను మంగళవారం ఎంపిక చేశారు. -10లో



విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన

ఖాజీపేట హాస్టల్‌లో విద్యార్థినులతో వార్డన్ భర్త అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారించారు. -10లో

గరిష్ఠం/కనిష్ఠం
33.6/23.8

వాతావరణం

జిల్లాలో మంగళవారం 23.8 – 33.6 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. - కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

హాకీ పోటీలకు ఉద్యోగులు

కడప స్పోర్ట్స్: ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించనున్న ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల హాకీ టోర్నమెంట్–2023పోటీలకు సిద్ధవటం మండలం పెద్దపల్లి, చెన్నూరు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న గంధం ఉదయ్ దీపు, ఎస్.గౌస్‌బాషాలు ఎంపికయ్యారు.

పరీక్షలు వాయిదా

వైవీయూ/ఏఎఫ్‌యూ: విద్యార్థి, యువజన సంఘాలు ఈ నెల 8న విద్యా సంస్థల బంద్ చేపట్టిన నేపథ్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ 2వ సెమిస్టర్ పరీక్ష, ఎంఈడీ పరీక్ష వాయిదా వేసినట్లు వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. ఈశ్వరరెడ్డి తెలిపారు. డా.వైఎస్‌ఆర్ ఏఎఫ్‌యూలో బుధవారం నిర్వహించాల్సిన యానిమేషన్ మూడో సెమిస్టర్, ఆర్కిటెక్చర్ 5వ, 6వ సెమిస్టర్, ఫొటోగ్రఫీ విభాగం 7వ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయప్రసాద్ తెలిపారు.

ఐటీఐ విద్యార్థులకు ఇంటర్వ్యూలు

పోరుమామిళ్ల: బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని సెంచరీ ప్లైవుడ్‌లో పోస్టుల భర్తీకి ఐటీఐలో ఎలక్ట్రికల్ చేసిన వారికి బుధవారం(నేడు) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

రేపు పురంధేశ్వరి రాక

కడప కోటిరెడ్డిసర్కిల్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ఈ నెల 9, 10 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణరెడ్డి తెలిపారు. కడప బీజేపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 8న సాయంత్రం జిల్లాకు వస్తారని, 9న కొప్పర్తి ఎలక్ట్రానిక్ పరిశ్రమ, అనంతరం వల్లూరులో పొలాలను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం కడపలోని విష్ణుప్రియ కళ్యాణమండపంలో జరిగే సభలో పాల్గొంటారన్నారు. సాయంత్రం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తారన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప కోటిరెడ్డి సర్కిల్: కడప జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ శిశు గృహలో ప్రొటెక్షన్ ఆఫీసర్ పోస్టును భర్తీ చేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ విజయరామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలను https:// kadapa. ap. gov. in వెబ్‌సైట్‌లో తీసుకుని పది రోజుల్లోగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ సాధికారిత అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

శైవ క్షేత్రాలకు బస్సులు

కడప కోటిరెడ్డిసర్కిల్: కార్తీక మాసంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి డిసెంబరు 12వ తేదీ వరకు ఈ సర్వీసులు నడుస్తాయన్నారు. కడప, పులివెందుల, బద్వేలు, జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు నుంచి అరుణాచలానికి 36 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. పొలతల, నిత్యపూజకోన, లంకమల, అల్లాడుపల్లె, అగస్తీశ్వరకోన, భానుకోట, కన్యతీర్థం, యాగంటి, అత్తిరాల, శ్రీశైలం, మహానంది, తదితర క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

వర్ష సూచన

కడప అగ్రికల్చర్: ఉమ్మడి జిల్లాల్లో ఈ నెల 8, 9, 10వ తేదీల్లో ఒక మాదిరి నుంచి తేలికపాటి వర్ష సూచన ఉందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, వాతావరణ విభాగ శాస్త్రవేత్త స్వామి చైతన్య తెలిపారు.

రబీ ఆశలన్నీ వరుణుడిపైనే..

- నాలుగు రోజులుగా జిల్లాలో అక్కడక్కడా వర్షాలు
- శనగ సాగుకు సన్నద్ధమవుతున్న రైతన్నలు
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఆరుతడి పంటలకు జీవం
- రాజుపాలెంలో అత్యధికంగా 42.4 ఎంఎం వర్షం



మేఘావృతమైన ఆకాశం



సాగుకు సన్నద్ధం చేస్తున్న రైతన్న

కడప అగ్రికల్చర్: రబీ సీజన్‌లో నెల రోజులు గడచినా ఒక పదును వర్షం కూడా కురవలేదు. వేల రూపాయలు భూమిలో పోసి వరుణుడి రాక కోసం ఎదురు చూశాడు. గత నాలుగు రోజుల నుంచి వాతావరణంలో మార్పులతో జిల్లాలో అక్కడక్కడా వర్షం కురుస్తోంది. రబీ సీజన్‌లో శనగ పంట ఎక్కువగా సాగుచేసే మండలాల్లో అధికంగా వర్షం కురిసింది. దీంతో రబీ రైతు ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఒక పదును వర్షం కురిస్తే లక్ష హెక్టార్ల వరకు పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయధికారులు చెబుతున్నారు. మరోవైపు ఇప్పటికే ఆరుతడి పంటలు సాగు చేసుకున్న రైతులకు ఈ వర్షాలు కొంత ఊరటనిచ్చాయి.

- వైఎస్సార్ జిల్లాలోని జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, రాజుపాలెం, ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం, సింహాద్రిపురం, వీఎన్‌పల్లె, మైలవరం, పులివెందుల, తొండూరు, దువ్వూరు, తదితర మండలాల్లో ఏటా 90 వేల హెక్టార్ల వరకు పంటలు సాగవుతాయి. జొన్న, సజ్జ, మొక్కజొన్న, మినుము, పచ్చపెసర వంటి ఆరుతడి పంటలు కూడా సాగు చేస్తారు. గత నాలుగు రోజులుగా అక్కడక్కడా వర్షం కురవడంతో రైతులు ఆశలు పెట్టుకున్నారు. రబీ సీజన్‌లో జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 1,48,820 హెక్టార్లు. ఇప్పటి వరకు రబీకంటే ముందస్తుగా రైతులు వివిధ పంటలు సాగు చేశారు. రబీ సీజన్ ఆరంభమైనప్పటి నుంచి మరో 1302 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వర్షాలు కురవడంతో మళ్లీ శనగ పంట సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రబీ సీజన్‌కు అవసరమైన శనగ, వేరుశనగ, మినుము విత్తనాలను ఇప్పటికే ప్రభుత్వం రాయితీపై అందించింది. సాగుకు కావాల్సిన ఎరువులను రైతు బరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచింది.

రబీకి ముందస్తుగా రైతులు సాగు చేసిన పంటల వివరాలివీ..

పంట	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
జొన్న	9213	4058
మొక్కజొన్న	1824	420
శనగ	92944	1341
పచ్చపెసలు	3193	415
మినుము	9166	12271
వేరుశనగ	6996	702
నువ్వులు	3825	122

ఆలస్యంగానైనా వర్షాలు

జిల్లాలో రబీకి సకాలంలో వర్షం కురవకపోవడంతో సాగు కాస్త ఆలస్యమైంది. అయితే గత రెండు రోజులుగా పలు చోట్ల వర్షాలు కురవడంతో రైతులకు కాస్త ఊరట కలిగింది. జమ్మలమడుగు మండలం రాజుపాలెంలో అత్యధికంగా 42.4, మైలవరం మండలంలో 26.4, కొండాపురం మండలంలో 22.4, బి.మఠంలో 17.8, జమ్మలమడుగు, అట్లూరులో 12.2 మిల్లీ మీటర్ల చొప్పున వర్షం కురిసింది. ఇక లింగాల, సింహాద్రిపురం, కాశినాయన, పోరుమామిళ్ల, గోపవరం, తదితర ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. ఇటీవల సాగుచేసిన ఆరుతడి పంటలకు ఈ వర్షాలు ఊరటనిచ్చాయి. ఒక పదును వర్షం కురిస్తే రబీ రైతులు శనగ, ఇతర పంటలు సాగు చేస్తారని వ్యవసాయాధికారులు తెలిపారు.



వర్షం రాకతో పచ్చగా మారిన మినుముపంట

ఈ వర్షంతో పంటలకు ఊరట



జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఎండుముఖం పట్టిన పంటలకు ఊరటనిస్తాయి. పంటలను కాపాడుకునేందుకు రైతన్నలకు సూచనలు, సలహాలను ఇచ్చాం. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎంటలకు కొంతమేర జీవం వచ్చినట్లే. మరో నాలుగు రోజులు ఒక పదునయ్యే వర్షాలు కురిస్తే శనగ పంట సాగు చేస్తారు.
– అయితా నాగేశ్వరావు, జిల్లా వ్యవసాయ అధికారి

రేపు జాబ్‌మేళా

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఈ నెల 9న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, డిప్లొమా ఉత్తీర్ణులై 18–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి రూ. 10–40 వేల వరకు హోదానుబట్టి వేతనం ఉంటుందన్నారు. ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

పేదింటి విద్యార్థికి అరుదైన గౌరవం



గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా రాజ్యపురస్కార్ అవార్డు అందుకుంటున్న కార్తీక్

బద్వేలు అర్బన్: వైఎస్సార్ జిల్లా బద్వేల్‌లోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పేదింటి విద్యార్థికి అరుదైన గౌరవం లభించింది. స్థానిక శివానగర్‌కు చెందిన శ్రీనివాసులు, నారాయణమ్మ కుమారుడైన నీలి కార్తీక్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇతని తండ్రి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కార్తీక్ పాఠశాలలో స్కౌట్స్‌అండ్‌గైడ్స్‌లో శిక్షణ తీసుకుంటూ రాజ్యపురస్కార్ అవార్డుకు ఎంపికయ్యాడు. స్కౌట్స్‌అండ్‌గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. స్కౌట్‌మాస్టర్ కొలిశెట్టిశివప్రసాద్, రామ్మోహన్‌బాబు, రామచంద్రారెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

జిల్లా అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్ష

పులివెందుల రూరల్/వేంపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వైఎస్సార్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసీ గణేశ్‌కుమార్, భరద్వాజ్ పేర్కొన్నారు. ఈ నెల 9, 10వ తేదీలలో సీఎం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటించనున్న భాకరాపురంలో హెలిప్యాడ్, ఏపీకార్ల్‌లోని స్వామి నారాయణ గురుకుల విద్యాపీఠం, అగ్రికల్చర్, హార్టికల్చర్, సెంట్రల్ డైరీ ల్యాబ్, ఆదిత్య బిర్లా టెక్స్‌టైల్స్ వ్యవసాయ ఉద్యాన కళాశాల ప్రాంగణాలను వారు పరిశీలించారు. శిల్పారామంలో జిప్‌లైన్, వైఎస్సార్ విగ్రహం, మ్యూజికల్ వాటర్ ఫౌంటెయిన్లు చూశారు. ఈ సందర్భంగా సీఎం పర్యటించే ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ అంశాలపై పోలీస్, ఇతర అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీతో కలిసి ఇడుపులపాయలోని హెలిప్యాడ్, వైఎస్సార్ ఘాట్, సీఎం బసచేసే అతిథిభవనం, ఆర్‌కే వ్యాలీ పోలీస్‌స్టేషన్, నెమళ్ల పార్కులో సభా ఏర్పాట్లను పరిశీలించారు. పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, జడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి, ఏఎస్పీ కృష్ణారావు, డ్వామా పీడీ యధుభూషణ్‌రెడ్డి, ఏఆర్ ఏఎస్పీ కృష్ణారావు, డీఎస్పీలు రమణయ్య, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

రాయచోటిలో సమీక్ష

రాయచోటి: రాయచోటిలో కలెక్టర్ పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ గిరీషా పీఎస్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓ ప్రత్యేక కార్యక్రమానికి సీఎం వస్తున్నందున చిన్న పొరపాటు జరగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సీఎం వెళ్లే రహదారి పొడవునా సచివాలయ సిబ్బందిని నియమించాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన

- ఘనంగా వైఎస్సార్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం
- వైఎస్సార్ జిల్లాలో 2.10 లక్షల మంది రైతులకు లబ్ధి



వైఎస్సార్ రైతుభరోసా మెగా చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్: రైతు సంక్షేమమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అర్హత ఉన్న ప్రతి రైతుకు రూ.13500 అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ కింద ఐదో ఏడాది రెండో విడత నిధుల జమ కార్యక్రమం మంగళవారం స్థానిక బయన్నపల్లె సమీపంలోని బొజ్జిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో భాగంగా రైతుల కష్టాలను చూసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి కోసం ప్రతి ఏడాది రూ.13,500లు చొప్పున ఐదేళ్లలో రూ.67,500లు అందిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నాలుగు విడతల్లో సుమారు రూ.1214 కోట్ల నిధులు రైతులకు అందించారన్నారు. జిల్లా వ్యాప్తంగా 210481 మంది రైతులకు రూ.85.94 కోట్లు, బద్వేలు నియోజకవర్గంలో 37,396 మంది రైతులకు రూ.14.96 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. అనంతరం మెగా చెక్కును రైతులకు అందించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు, ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, కుడా చైర్మన్ గురుమోహన్, నగర కార్పొరేషన్ చైర్ పర్సన్ రమణమ్మ, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, ఎ.నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పుత్తాలక్ష్మీదేవి, నాగరాజ, మురళీధర్‌రెడ్డి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలుస్తున్నారు



రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. గత ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి చాలామంది నాయకులు గతంలో పట్టించుకునేవారు కారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారు. ఆయనకు రుణపడి ఉంటాం.
– కె.తిరుపతిరెడ్డి, రైతు, బద్వేల్

వ్యవసాయం లాభసాటిగా మారింది



జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక వ్యవసాయం లాభసాటిగా మారింది. పగటి పూట తొమ్మిది గంటల విద్యుత్తు ఇవ్వడంతో పాటు రైతు భరోసా కింద రూ.13,500 ఇవ్వడంతో మేలు జరుగుతోంది. రైతు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.
– బి.రామసుబ్బారెడ్డి, రైతు, బి.కోడూరు

జగనే ఎందుకు కావాలంటే...



"రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులపై చూపుతున్న అసాధారణ శ్రద్ధ ప్రశంసనీయం. ఆధునిక వసతుల కల్పన విద్యార్థుల మానసిక శ్రేయస్సు, వృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. భవిష్యత్తులో పిల్లలు బాధ్యతాయుతపౌరులుగా ఎదిగేందుకు ఇది దోహదపడుతుంది." – ప్రొఫెసర్ మైఖేల్ రాబర్ట్ కిమేర్, నోబెల్ గ్రహీత

చరిత్రలో ఎన్నడూ ఎరుగని విధంగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పాలనకు నోబెల్ గ్రహీతల ప్రశంసలే నిదర్శనం. తన తండ్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు.

రేపటి నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం



'వై ఏపీ నీడ్స్ జగన్' బుక్ లెట్

కడప సెవెన్‌రోడ్స్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గత చంద్రబాబు పాలనకు, ఇప్పటి జగన్ మోహన్‌రెడ్డి పాలనకు తేడా ఎత్తిచూపేందుకు గురువారం నుంచి జిల్లాలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ప్రారంభంకానుంది. ఈనెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి రోజున 28 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. మొత్తం 390 సచివాలయాల పరిధిలో వారం రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఆయా సచివాలయాల పరిధిలో పథకాల వారీగా ఆయా వ్యక్తులు పొందిన లబ్ధి, వివరాలతో శిలాఫలకాలు ఆవిష్కరిస్తారు. ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తారు.

పథకం	లబ్ధి పొందిన వారు	మొత్తం (రూ.కోట్లలో)
వైద్యం		
ఆరోగ్య ఆసరా	56405	40.06
కోవిడ్ సాయం	473454	47.35
ఆరోగ్యశ్రీ	96005	364.85
వైఎస్సార్ బీమా	4284	66.61
టీడీఎస్ బియ్యం	520888	1137.83
గృహ నిర్మాణం		
హౌసింగ్	66488	631
భూ సేకరణ	97,066	1641.23

పథకం	లబ్ధి పొందిన వారు	మొత్తం (రూ.కోట్లలో)
విద్య		
అమ్మ ఒడి	216222	912.60
వసతి దీవెన	128280	150.38
విద్యా దీవెన	140934	378.75
గోరుముద్ద	108962	107.95
విద్యా కానుక	111893	79.47
ట్యాబ్‌లు	14,215	89.86
వ్యవసాయం		
రైతు భరోసా	231383	1147.45
సున్నా వడ్డీ	90661	26.32
పంటల బీమా	81705	442.08
ఇన్‌పుట్ సబ్సిడీ	133514	225.08
మహిళలు		
సున్నా వడ్డీ	368801	190.44
సంపూర్ణ పోషణ	47,703	89.35
చేయూత	104325	546.43
ఆసరా	278124	776.70
సంక్షేమం		
కాపు నేస్తం	8135	27.37
నేతన్న నేస్తం	10591	91.08
చేదోడు	17735	39.08
వాహనమిత్ర	14246	37.50
ఈబీసీ నేస్తం	34431	95.04
కల్యాణమస్తు	572	4.62
జగనన్నతోడు	49058	2.15
నాన్–డీబీటీ	71661	133.43
పెన్షన్ కానుక	292255	2746.64







లాభాల వల వేసి.. డబ్బు లాగేసి..

ముచ్చటైన కమీషన్‌లు..
కళ్లెదుటే లాభాలు.. చుట్టు పక్కల వాళ్లను జత చేస్తే బోనస్‌లు, ఇన్సెంటివ్‌లు. తేరగా వస్తున్న డబ్బును చూసి చాలా మందికి ఆశ కలిగింది. ఒకరిని చూసి మరొకరు చేరుతుండటంతో.. కంపెనీ వేగంగా విస్తరించింది. నోటి మాట ద్వారానే విస్తృత ప్రచారం కలిగింది. వ్యాపారం రూ.కోట్లకు చేరింది. అంతా సజావుగా సాగుతున్నట్టు అనిపించినా.. ఒకానొక రాత్రి కంపెనీ చీకట్లో కలిసిపోయింది. బాధితులు
లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు.

- 9 ఎఫ్ఎక్స్ ట్రేడర్స్ పేరిట మోసం
- గొలుసు విధానం ద్వారా విస్తరణ
- ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు


పోలీసుల అదుపులో 9 ఎఫ్ఎక్స్ ట్రేడర్స్ మోసగాళ్లు

రాయచోటి టౌన్ : 9 ఎఫ్ఎక్స్ ట్రేడర్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన వారిని అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ మహబూబ్ బాషా మంగళవారం వివరాలు వెల్లడించారు. తిరుపతికి చెందిన రసూల్ సాహెబ్ 2019లో యోగానంద చౌదరితో కలిసి 9 ఎఫ్ఎక్స్ పేరుతో ఓ కంపెనీ ప్రారంభించారు. కొందరిని ఏజెంట్లుగా చేర్చుకున్నారు. 20 మంది ఖాతాదారులతో ఒక గ్రూప్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరితో రూ.1 లక్ష వసూలు చేశారు. ప్రతి నెల లక్కీడిప్ తీస్తారు. డిప్ తగిలిన వారికి పెట్టుబడి తిరిగివ్వడంతోపాటు మరో రూ.50 వేలు అదనంగా ఇచ్చి స్కీమ్ నుంచి తొలగిస్తారు. మిగిలిన 19 మందికి నెలకు రూ.3 వేలు చొప్పున కమీషన్ ఇస్తారు. అలాగే వీరిని పరిచయం చేసిన వారికి రూ.2000, రూ.1000 చొప్పున కమీషన్ ఇస్తారు. ఇలా 20 నెలలు నిర్వహించి సభ్యుడికి తాను పెట్టిన పెట్టుబడితో పాటు మరో రూ.లక్ష వచ్చే విధంగా ఆశ చూపారు.

బ్రాంచ్‌లు ఏర్పాటు

రాయచోటికి చెందిన సుబ్బారెడ్డి ద్వారా తిరుపాల్‌రెడ్డి, ఆయన ద్వారా కడపకు చెందిన చంద్రమౌళీశ్వరరెడ్డి, అతని ద్వారా నెల్లూరుకు చెందిన మల్లికార్జునరావు, రాయచోటికి చెందిన రాజేష్ యజమానులుగా వారికి వారే మార్చుకొని బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. వీరు మొదట తిరుపతి, తరువాత నెల్లూరు, కడప, రాయచోటిలలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. ఏజెంట్ల సంఖ్య 302 మందికి చేరింది. మొత్తం 1759 మంది ఖాతాదారులను చేర్చుకుని, రూ.170 కోట్లకు పైగా వసూలు చేశారు. సభ్యులు చెల్లించిన డబ్బులతో చెప్పిన విధంగా స్కీం నిర్వహించారు. రూ.105 కోట్ల వరకు తిరిగి ఇచ్చేశారు. ఇందులో నుంచి రూ.65 కోట్లు ఏజెంట్లు, ప్రమోటర్లకు ఇచ్చారు. అప్పటి నుంచి వీరి లావాదేవీలు, వ్యాపారం ఆగిపోయింది. వినియోగదారులకు చెప్పకుండానే.. 2023 ఏప్రిల్‌లో బోర్డు తిప్పేశారు.

ప్లాట్లు తెరపైకి తెచ్చి..

తరువాత రసూల్ సాహెబ్, యోగానంద చౌదరి కలిసి మిగిలిన డబ్బుతో నెలూరు జిల్లా నందిపాడు వద్ద 22 ఎకరాల పొలం కొనుగోలు చేశారు. దానికి గోల్డన్ ఫాం అండ్ డెవెలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఎర్రచందనం చెట్లు నాటించి, దానికి మల్లికార్జునరావుని డైరెక్టర్‌గా నియమించారు. ఆ 22 ఎకరాలలో ప్లాట్లు వేసి, వాటిని మిగిలిన సభ్యులకు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో మళ్లీ బోర్డు తిప్పేయడంతో సభ్యులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వారు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. రసూల్ సాహెబ్, యోగానంద చౌదరి, సుబ్బారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మల్లికార్జునరావు, రాజేష్‌ను అదుపులోకి తీసుకొని, కోర్టులో హాజరు పరిచారు. సమావేశంలో అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి, అర్బన్ ఎస్ఐ నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటరితనాన్ని ఓడించలేకే..!

- నా అన్న వారు ఎవరూ లేరనే భావనతోనే రెడ్డమ్మ ఆత్మహత్యాయత్నం
- రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని
- నిలకడగా ఆరోగ్యం


రెడ్డమ్మ తోటి విద్యార్థినులను విచారణ చేస్తున్న స్టేట్ జాయింట్ సెక్రటరీ శివరావు

నందలూరు(రాజంపేట) : నందలూరు మండలం ఆడపూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఆమె ఒంటరితనాన్ని ఓడించలేకే.. ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వివరాలు ఇలా ఉన్నాయి. వేంపల్లె మండలం రాజుపాలెంకు చెందిన ఎం.అంకన్న, ఎం.లక్ష్మీదేవి కుమార్తె రెడ్డమ్మ ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తల్లి తన చిన్నప్పుడే చనిపోగా, తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఒంటరైపోయింది. దీంతో జీవితంలో తనకు ఎంత కష్టమొచ్చిందో అని మథనపడేది. రెడ్డమ్మను గార్డియన్ చంద్రశేఖర్ నందలూరు మండలం ఆడపూరు వద్దనున్న అంబేడ్కర్ గురుకులంలో చేర్పించారు. చేరినప్పటి నుంచి ఒంటరిగా ఉండటం అలవాటు చేసుకోకపోవడం, తన తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ తనకెవరు లేరన్న మానసిక ఆందోళనను పెంచుకుంది. ఈ క్రమంలో సోమవారం గురుకులంలోని డార్మెంటరీ భవనం పైనుంచి కిందకు దూకింది. ఈ సంఘటనలో అమ్మాయిని బాబాయ్ ఆస్తి కోసం వేధింపులకు గురిచేస్తున్నాడా అనే కోణంలో కూడా విచారణ కొనసాగింది. ఇప్పుడు రిమ్స్‌లో చికిత్సపొందుతోంది.

జేఎస్ శివరావు పరిశీలన:

ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో మంగళవారం జాయింట్ సెక్రటరీ శివరావు, నందలూరు మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డిలు ముమ్మరంగా పరిశీలన చేశారు. రెడ్డమ్మ దూకిన భవనం పైఅంతస్తును పరిశీలించారు. తోటి విద్యార్థులను విచారణ చేవారు. అనంతరం గురుకులం నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో ఉన్న విద్యార్థినులను తమ కన్నబిడ్డల్లా కంటిరెప్పలా చూసుకోవాలన్నారు. వారికి విద్య, ఆరోగ్యం తదితర అంశాలన్నింటిని నిశితంగా పరిశీలించాలన్నారు. రెడ్డమ్మకు ప్రభుత్వం అన్ని విధాలుగాఅండగా ఉంటుందన్నారు. ఆరోగ్యంగా కోలుకునే వరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా సమన్వయ అధికారి సుకన్య, ప్రిన్సిపాల్ హైమావతిలను జాయింట్ సెక్రటరీ శివరావు విచారణ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, నాయకులు పాల్గొన్నారు.

రెడ్డమ్మను పరామర్శించిన ఎంపీపీ మేడా

కడపలోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్న రెడ్డమ్మను నందలూరు మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి పరామర్శించారు. భయపడవద్దని, కోలుకున్న తర్వాత యథావిధిగా విద్యను అభ్యసించుకోవచ్చునన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాఖపరంగా నీకు అందాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.

చెన్నూరులో యువకుడి దారుణ హత్య


మృతి చెందిన ఈరి ప్రణయ్‌కుమార్

చెన్నూరు : చెన్నూరులోని కడప–కర్నూలు జాతీయ రహదారి కొత్త రోడ్డుపై సోమవారం రాత్రి 11:30 గంటలకు ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖాజీపేట మండలం చమ్మలపల్లి గ్రామపంచాయతీలోని బాలానగర్‌కు చెందిన ఈరి ప్రణయ్‌కుమార్(26) చెన్నూరుకు వచ్చాడు. తన స్నేహితులతో కలసి మద్యం తాగి ఊరికి వెళ్లేందుకు రోడ్డుపై నిలుచొని ఉన్నాడు. చెన్నూరు కొత్తగాంధీ నగర్‌కు చెందిన పెయ్యల ప్రణయ్ అనే వ్యక్తి కనిపించాడు. అతను ఇంతకుమునుపే పరిచయం ఉండటంతో పిలిచాడు. మాటకు మాట పెరిగి మద్యం మత్తులో వారు గొడవ పడ్డారు. ఈరి ప్రణయ్‌ను పెయ్యల ప్రణయ్ కత్తితో పొడవడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన స్నేహితులు పారిపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బస్సు ఢీకొని స్కూటరిస్టుకు గాయాలు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఆర్టీసీ బస్టాండులో పల్లె వెలుగు బస్సు ఢీకొనడంతో స్కూటరిస్టుకు గాయాలయ్యాయి. కడప–ప్రొద్దుటూరు మార్గంలో తిరిగే ఆర్టీసీ పల్లె వెలుగు అద్దె బస్సు మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు నుంచి కడపకు వచ్చింది. బస్సు బస్టాండుకు చేరుకోగానే.. ఉన్నట్లుండి బ్రేక్ ఫెయిల్ కావడంతో ఆ ప్రాంతంలో ఉన్న స్కూటరిస్టును ఢీకొంది. ఇదే క్రమంలో బస్సు అక్కడే నిలబెట్టిన మరో స్కూటర్‌ను సైతం ఢీకొంది. గాయపడిన బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థినుల పట్ల వార్డన్ భర్త అసభ్యకర ప్రవర్తన


విచారణ చేస్తున్న ఆర్డీఓ మధుసూదన్


వార్డన్ భర్తను నిలదీస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

- పోక్సో చట్టం కింద కేసు నమోదు

ఖాజీపేట : హాస్టల్‌లో విద్యార్థినుల పట్ల వార్డన్ భర్త అభ్యకరంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. వారు వార్డన్, ఆమె భర్తపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖాజీపేటలోని బాలికల వసతి గృహంలో వార్డన్‌గా బి.మంగమ్మ ఉన్నారు. ఆమె భర్త సుధాకర్ నాయక్ కొంత కాలంగా రోజూ హాస్టల్‌కు వస్తుంటారు. కూరగాయలు ఇవ్వడం.. ఇలా ఏదో ఒక వంకతో వస్తుంటారని విద్యార్థులు చెబుతున్నారు. చాలా మంది విద్యార్థులతో హాస్టల్ గదులు ఊడ్పించడం.. మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రం చేయించడం వంటి పనులు చేయిస్తుంటారని వారు ఆరోపించారు. విద్యార్థుల పట్ల ఇద్దరూ దురుసుగా ప్రవర్తిసుంటారని అంటున్నారు. అయితే కొంత మంది విద్యార్థుల పట్ల వార్డన్ భర్త అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటారని ఆరోపించారు. గతంలో కూడా ఇలాగే ప్రవర్తించి ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా.. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి సర్దుబాటు చేశారు. అయినా వార్డన్, ఆమె భర్త ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు.

నిలదీసిన తల్లిదండ్రులు

హాస్టల్ వార్డన్, ఆమె భర్తను విద్యార్థుల తల్లిదండ్రులు, వారి బంధువులు నిలదీశారు. విద్యార్థినులు ఉండే హాస్టల్‌లో 'నీకేంటి పని' అని వార్డన్ భర్తను ప్రశ్నించారు. నీ సొంత పిల్లలతో కూడా ఇలాగే పనులు చేయిస్తావా అంటూ వార్డన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరిపై విద్యార్థినుల సంబంధీకులు గంగయ్య, బంధువు అయిన ఓబుల్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఖాజీపేట ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, సీఐ శ్రీనాథరెడ్డి హాస్టల్‌కు చేరుకుని విచారణ చేశారు. హాస్టల్ వార్డన్ మంగమ్మ, ఆమె భర్త సుధాకర్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ఆర్డీఓ విచారణ

హాస్టల్‌లో జరిగిన పరిణామాలను తెలుసుకున్న ఆర్డీఓ మధుసూదన్ విచారణకు వచ్చారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చర్యలకు ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOTS FOR SALE

■ రైల్వే కోడూరు దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 1 Sqft 250 నుండి ప్రారంభం. 6 లైన్స్ హైవేకి ఆనుకొని వున్న వెంచర్‌లో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్స్ కలవు. 9966066111. [T-4711]

SERVICE

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టీక్‌టవర్ అగ్రికల్చర్ ఏజెంట్ DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. 9990752820. [T-202]

■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో ఋణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా ధరఖాస్తు. డార్విన్ ఫైనాన్స్, రాజన్, సెల్: 8437924006. [W-1220945]

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V- 5951]

పాస్‌పోర్ట్ పోయినది

■ GANGULA RENUKA SAI PRASANTH S/o. GANGULA YELLESWARA RAO, D.No. 41/569, Sankarapuram, Beside Blind Boys High School line, Chinna Chowk, Kadapa. పై వివరాలు గల నేను నా Original Degree Pass Certificate, Bachelor of Engineering (EEE), Consolidated Statement of Grades Tranper Certificate, Migration Certificate, SCSVM University యొక్క Certificates ను పోగొట్టుకున్నాను. దొరికిన వారు దయచేసి సంప్రదించండి: 9441236706. [C-1187725]

CHANGE MY NAME IN MY PAASPORT

■ I JINNA BASHA (Given name) and DHANDE (Surname) R/o D.No.2/123, OLDSTREET, CHILAMAKUR (address) holding passport No. N4083674 issued at HYDERABAD on 28/10/2015 hereby announce to change my name as JINNA BASHA (Given name) and SHAIK (Surname) for all future purposes. [C-777403]

CHANGE OF NAME

■ I SHAIK GHOUSIA BEGUM & W/o. SHAIK ILIAS BASHA (old names) (passport No.A7917944) Residing at D.No. 22/232-1, Nagalakatta street, Jammalamadugu-516434, YSR Kadapa (District), AP. India. Here by declare that me and my husband name was changed as SHAIK GHOUSEYA BEGUM & SHAIK MAHAMMAD ILIYAS BASHA (new names). [C-777362]

BUSINESS OFFER

■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact : for more info: 8099161810. [H-193272]

■ స్త్రీ/పు॥ చిన్నపెట్టుబడితో మీ ఇంటివద్దే జాబు వర్క్ పద్ధతిలో రెడీమేడ్ మసాలా టీ తయారు చేస్తూ ప్రతీ నెల 50,000/- ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. 7416064527, 7416087357 [H-793427]

WANTED

■ వల్లా హాస్పిటల్,7 రోడ్ సర్కిల్ నందు పనిచేయుటకు,ఫార్మాసిస్ట్, పి.ఆర్.ఓ లు కావలెనుసంప్రదించండి:98490 40153 [C-1263388]

■ ప్రొద్దుటూరు మం॥, ఖదారాబాద్‌లోని సుకున్ ఫర్నిచర్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (M/F), Q: 10th, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9949237857. [C-777358]

■ WANTED delivery boys for instagro app part time 4000 to 6000 full time 9000 to 10000. Cell no : 9603763236. [C-1187659]

■ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 11,500, నియర్ RTC బస్టాండ్ దగ్గర, కడప. సంప్ర: 9705826592. [C-777404]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18–28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-193284]

■ రామకృష్ణ గ్రూప్, (AP No.1) VJA, HYD, శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. AP & TS అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52828, 6281208656 [B-1206467]

■ Spot Joining. కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ ద్వారా అటెండర్, Computer.Op., Jr.Assistants, సూపర్‌వైజర్స్ & Pvt. Bank జాబ్స్ కలవు. Age: 18 to 37, జీ:18K to 22K. 82979 22999. [T-4708]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899 [HA-813]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926 [G-1143847]

■ సెక్యూరిటీ గార్డ్స్ జీ:12000, రూం,భోజనం ఫ్రీ.ASO,SO సెక్యూరిటీ సూపర్‌వైజర్ జీ:14000, రూం+భోజనం ఫ్రీ. రైల్వే కోడూరు దగ్గర పనిచేయుటకుకావలెను.9989139239, 8904040900. [T-1177931]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

ఖాతాదారులతో గోల్డ్ అప్రైజర్ కుమ్మక్కు

- నాణ్యత లేని బంగారుకు రూ.3.17 కోట్ల రుణం
- గోల్డ్ అప్రైజర్‌తోపాటు 39 ఖాతాదారులపై కేసు నమోదు

ప్రొద్దుటూరు క్రైం : బ్యాంక్‌లో బంగారు తనఖా పెట్టి చాలా మంది రుణం తీసుకుంటారు. ఖాతాదారులు తాకట్టు పెట్టే బంగారంలో నాణ్యత ఎంత ఉందనేది బ్యాంక్‌లో పని చేసే గోల్డ్ అప్రైజర్ నిర్ధారిస్తాడు. అతను నిర్ధారించే బంగారు నాణ్యతను బట్టి బ్యాంకు అధికారులు రుణం మంజూరు చేస్తారు. అయితే ఒక బ్యాంక్‌లో పని చేసే గోల్డ్ అప్రైజర్ ఖాతాదారులతో కుమ్మక్కై తాను పని చేసే బ్యాంక్‌నే బురిడీ కొట్టించాడు. నాణ్యత లేని బంగారును తనఖా పెట్టి 39 మంది ఖాతాదారులు రూ.3.17 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ సంఘటన ప్రొద్దుటూరులోని మైదుకూరు రోడ్డులో ఉన్న స్టేట్‌బ్యాంక్‌లో చోటు చేసుకుంది. టూ టౌన్ పోలీసులు మంగళవారం రాత్రి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుల్లగూర చంద్రమోహన్ అనే వ్యక్తి మైదుకూరు రోడ్డులోని ఆరవేటి థియేటర్ సమీపంలో ఉన్న స్టేట్‌బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం 39 మంది బ్యాంక్ ఖాతాదారులు బంగారు నగలను బ్యాంక్‌లో తనఖా పెట్టి సుమారు రూ. 3.17 కోట్లు రుణం తీసుకున్నారు. కష్టమర్లు ఇచ్చిన బంగారు నగలను గోల్డ్ అప్రైజర్ చంద్రమోహన్ పరిశీలించి లాకర్‌లో పెట్టాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత బ్యాంక్ ఉన్నతాధికారులు నగలను పరిశీలించగా.. నాణ్యత తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కొన్ని బంగారు నగల్లో పూర్తిగా నాణ్యత లోపం ఉండగా మరి కొన్ని ఆభరణాలకు బంగారు పూత పూసినట్లుగా నిర్ధారణ అయింది. దీంతో స్థానిక బ్యాంక్ అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. నగల్లో బంగారం నాణ్యత తక్కువగా ఉన్న విషయం అప్రైజర్ చంద్రమోహన్‌కు తెలిసే జరిగినట్లు బ్యాంక్ అధికారుల విచారణలో తేలింది. దీంతో కడప రీజనల్ మేనేజర్ నారాయణరావు టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గోల్డ్ అప్రైజర్ చంద్రమోహన్‌తోపాటు 39 మంది ఖాదాదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు టూ టౌన్ సీఐ ఇబ్రహీం తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

కడప అర్బన్ : కడప నగరం చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓంశాంతినగర్‌లో ఇంటిలో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ నరసింహారెడ్డి వివరాలు వెల్లడించారు. కడప నగరంలోని రామరాజుపల్లికి చెందిన తెప్పాలి ప్రవీణ్ అలియాస్ ప్రవీణ్ కుమార్ సీసీ కెమెరాల టెక్నీషియన్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. దురలవాట్లకు బానిసగా మారి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఓంశాంతి నగర్‌లో నివాసం వుంటున్న పుత్తా శ్రీనివాసులు ఇంటిలో రాత్రి ఎవరూ లేని సమయంలో తాళం పగలగొట్టి చొరబడ్డాడు. బంగారుచైన్, ఉంగరం, వెండి ప్లేటు, గిన్నెలను దోచుకుని వెళ్లాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.

హాకీ చాంపియన్‌లకు అపూర్వ స్వాగతం


బాలుర విభాగం స్టేట్ చాంపియన్‌లతో డీఈఓ, వ్యాయామ ఉపాధ్యాయులు

కడప స్పోర్ట్స్ : అనకాపల్లి జిల్లా నక్కలపల్లిలో ఈ నెల 5న నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ అండర్–17 బాలబాలికల విభాగాల్లో చాంపియన్‌లుగా నిలిచిన వైఎస్‌ఆర్ కడప జిల్లా జట్లకు అపూర్వ స్వాగతం లభించింది. టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో కడప జట్టు 3–0 తేడాతో అనంతపురంపై విజయం సాధించి బాలికల విభాగంలో చాంపియన్‌గా నిలిచింది. బాలుర విభాగంలో కడప జట్టు ఫైనల్‌మ్యాచ్‌లో వైజాగ్‌పై 5–0 తేడాతో విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది. మంగళవారం జిల్లాకు చేరుకున్న చాంపియన్‌లకు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.అరుణకుమారి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చాంపియన్‌లుగా నిలిచిన క్రీడాకారులు ట్రోఫీని డీఈఓ వై. రాఘవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, ఫిజికల్ డైరెక్టర్లు బి. నిత్యప్రభాకర్, పద్మలత, కోచ్‌లు అనిల్, సునీల్, సుబ్బయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఖోఖో ఎంపికలు



ఖోఖోలో ప్రతిభ చూపి ఎంపికైన క్రీడాకారులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో జేఎన్‌టీయూఏ స్థాయిలో ఖోఖో జట్ల ఎంపికలను మంగళవారం స్త్రీ, పురుషులకు నిర్వహించారు. జేఎన్‌టీయూఏ పరిధిలోని 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన 15 మంది స్త్రీల జట్టు చెన్నైలోని సెంట్రల్ యూనివర్సిటీలో, 15 మంది పురుషుల జట్టు కాలికట్ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొనున్నాయి. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూఏ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జ్యోజిరెడ్డి, కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, పీడీలు అహమర్ బాషా, చరణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రీదీప బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బీటెక్, ఫార్మా, ఎంబీఏ విద్యార్థులతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 128 మంది రక్తదానం చేసినట్లు ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. బ్లడ్ బ్యాంకు డాక్టర్ ఎం.సాయిగిరిధర్ రక్తదాతలను అభినందించారు.